ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
మంగళవారం 01 సెప్టెంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:15



## అరెకటిక సంక్షేమ సంఘం భవనానికి భూమిపూజ నిర్వహించిన విప్


**వేములవాడ,ఆగస్ట్,31:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణంలో నూతనంగా నిర్మించనున్న వేములవాడ మండల అరెకటిక సంక్షేమ సంఘం భవనానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై భూమిపూజ నిర్వహించారు.

మిగతా 2 లో

# పట్టుకున్నదెంత..? వదిలిందెంత..?

- ..కాసులపల్లి ఎరువుల దుకాణంలో 1,600 యూరియా బస్తాల గుర్తింపు
- .. కేసు మాత్రం 600 బస్తాలకే..!
- ..యూరియా అక్రమ నిల్వల వ్యవహారంపై పలు ప్రశ్నలు..
- ... డీలర్‌పై కేసు, మూడు వారాలపాటు దుకాణం సస్పెన్షన్






**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 31 ప్రజాజ్యోతి:**

రైతులకు సకాలంలో ఎరువులు అందించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం అక్రమ నిల్వలు, కృత్రిమ కొరత, అనధికార విక్రయాల ఆరోపణలు తరచూ వెలుగుచూస్తున్నాయి. తాజాగా పెద్దపల్లి మండలం కాసులపల్లిలో వెలుగులోకి వచ్చిన యూరియా అక్రమ నిల్వల వ్యవహారం ఇప్పుడు పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది. టాస్క్‌ఫోర్స్ తనిఖీల సమయంలో సుమారు 1,600 యూరియా బస్తాలు గుర్తించినట్లు సమాచారం ఉండగా, తదుపరి లెక్కల్లో 600 బస్తాలు అక్రమంగా నిల్వ ఉన్నట్లు నిర్ధారణకు వచ్చి వాటిపైనే కేసు నమోదు కావడం చర్చనీయాంశంగా మారింది. అసలు తనిఖీ సమయంలో గుర్తించిన నిల్వ ఎంత..? రైతుల పేరిట చూపిన నిల్వ ఎంత..? అక్రమంగా ఉన్నట్లు తేలినది ఎంత..? మిగిలిన బస్తాల సంగతేంటి..? అన్న ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వచ్చాయి.

- దొమ్మటి రాజేష్

మిగతా 2 లో..



### క్షుద్ర పూజలు, మంత్రాలు, చేతబడుల పేరుతో

# అమాయకులను లక్ష్యంగా మోసాలకు పాల్పడుతున్న ముఠా

**- ఇద్దరు నిందితుల అరెస్ట్ రూ.30.50 లక్షల నగదు, సెల్‌ఫోన్లు, పూజా సామాగ్రి స్వాధీనం**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఆగస్టు 31 (ప్రజా జ్యోతి)**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో క్షుద్ర పూజల పేరిట అమాయక ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న వారిని వల పన్ని పట్టుకున్నారు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ చెప్పిన వివరాల ప్రకారం తురుపాటి శ్యాం కుమార్ తండ్రి రాంచందర్, వయస్సు మంకమ్మ తోట, కరీంనగర్ అనునతడు తూముకుంట హైదరాబాద్ లో భద్రకాలి పూజ స్టోర్ నడుపుతూ జీవిస్తున్నాడని తన వద్దకు చాలా మంది ప్రజలు పూజా సామాగ్రి కొరకు వస్తుంటారని కాగా తనకు పరిచయస్తుడయిన అగ్రహారం గ్రామం,వేములవాడ కు చెందిన పత్తెం లక్ష్మిరాజమ్, తండ్రి దుర్గయ్య అను నతడు పూజా సామాగ్రి కొరకు వస్తుండేవాడని వారిద్దరూ కలసినప్పుడు, లక్ష్మిరాజమ్ అగ్రహారం మరియు చుట్టూ ప్రక్కల గ్రామాలలో క్షుద్ర పూజలు చేస్తానని, తన యొక్క పూజలను మరియు మూడ నమ్మకాలను నమ్మే అమాయక ప్రజలు, పూజల కొరకు తన వద్దకు వస్తారని, మంత్రాలు, తంత్రాలు, దిష్టి తీసివేయుట మరియు చేతబడుల పేరుతో పసుపు, కుంకుమ మరియు వివిధ రకాలయిన పూజా సామాగ్రితో వారిని నమ్మించే విధంగా పూజలు చేయుచూ, వారి వద్ద నుండి డబ్బులు తీసుకుంటానని, మరియు తెలిసినవారు ఎవరయినా పూజలు కావాలని వస్తే, తాను చాలా పెద్ద పూజారిని అని, వివిధ సమస్యల గురించి, దీర్ఘ కాలిక వ్యాదుల నయం గురించి క్షుద్ర పూజలు చేస్తానని వారిని నమ్మించి, తన వద్దకు పంపిస్తే, పూజల పేరుతో వారి వద్ద నుండి పెద్ద మొత్తం లో డబ్బులు వసూలు చేయవచ్చునని, తరువాతా ఇద్దరం సమానంగా పంచుకుందాం అని శ్యాం కుమార్ తో చెప్పగా, శ్యాం కుమార్ కూడా సరే అని ఒప్పుకున్నాడు. కాగా ఈ సంవత్సరంలోని జనవరి నెలలో, శ్యాం కుమార్ కు పరిచయస్తురాలయిన ఉప్పల్, హైదరాబాద్ కు చెందిన బండారి లత, భర్త: రాజ్ కుమార్ అనునామె పూజా సామాగ్రి కొరకు శ్యాం కుమార్ యొక్క షాపు వద్దకు వచ్చి శ్యాం కుమార్ తో మాట్లాడుతూ, తాను గత కొంత కాలంగా తీవ్ర మయిన అనారోగ్యంతో బాధ పడుతున్నానని, ఎన్ని ఆసుపత్రులల్లో చూపించుకున్నా కూడా నయం కావడం లేదని, శ్యాం కుమార్ తో చెప్పగా. ఆమెకు దేవుళ్ళు మరియు పూజలపయిన చాలా నమ్మకం ఉండడంతో, క్షుద్ర పూజలతో ఆమె అనారోగ్యాన్ని నయం చేస్తానని నమ్మించి ఆమె వద్ద నుండి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేయవచ్చునని బావించి, శ్యాం కుమార్ ఆమెతో మాట్లాడుతూ,

మిగతా 2 లో

# పట్టుకున్నదెంత..? వదిలిందెంత..?

మొదటిపేజీ తరువాయి

### పక్కా సమాచారంతో తనిఖీలు.. భారీగా యూరియా నిల్వలు..

పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామంలోని ఆడెపు సంపత్‌కు చెందిన ఎరువుల దుకాణంపై రామగుండం పోలీస్ కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్ అధికారులు ఈ నెల 24న పక్కా సమాచారంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు సమాచారం. ఏసీపీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీల్లో పెద్ద మొత్తంలో యూరియా బస్తాలు నిల్వ ఉన్నట్లు అధికారులు గుర్తించారు.మొదట సుమారు 1,600 బస్తాల వరకు యూరియా నిల్వ ఉన్నట్లు గుర్తించినట్లు తెలుస్తోంది. దీంతో వ్యవసాయ శాఖ అధికారులను కూడా రంగంలోకి దించి నిల్వలు, విక్రయాలు, రైతుల వివరాలు, సంబంధిత రికార్డులను పరిశీలించినట్లు సమాచారం.

### 'రైతుల బస్తాలే'.. డీలర్ వాదన

తనిఖీల సమయంలో దుకాణంలో ఉన్న యూరియా బస్తాలు అక్రమ నిల్వలు కావని, రైతులకు సంబంధించినవేనని దుకాణ నిర్వాహకుడు అధికారులకు వివరించినట్లు తెలుస్తోంది. యాప్‌లో మార్పులు, రైతులు కొనుగోలు చేసిన ఎరువులను వెంటనే తీసుకెళ్లకపోవడం వంటి కారణాలతో బస్తాలు దుకాణంలో ఉన్నాయని అధికారులకు వివరించినట్లు సమాచారం.ఈ క్రమంలో కొంతమంది రైతులు పట్టా పాస్‌బుక్‌లతో దుకాణానికి వచ్చి తాము యూరియా బుక్ చేసుకున్నామని అధికారులకు వివరించినట్లు తెలుస్తోంది. అనంతరం రికార్డులు, నిల్వలను పరిశీలించిన అధికారులు 600 బస్తాల వరకు యూరియా అక్రమంగా నిల్వ ఉన్నట్లు తేల్చినట్లు సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి.

### 1,600 నుంచి 600కు.. అసలు లెక్క ఏంటి..?

ఇక్కడే ప్రధాన ప్రశ్న తలెత్తుతోంది. తనిఖీల ప్రారంభ దశలో సుమారు 1,600 బస్తాలు ఉన్నట్లు గుర్తించినట్లయితే.. ఆ తర్వాత జరిగిన లెక్కల్లో 600 బస్తాలు మాత్రమే అక్రమ నిల్వగా ఎలా తేలింది? మిగిలిన సుమారు 1,000 బస్తాలకు సంబంధించిన రైతుల వివరాలు, బుకింగ్ రికార్డులు, విక్రయ వివరాలు పూర్తిగా ధృవీకరించబడ్డాయా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.అక్రమ నిల్వల వ్యవహారంలో లెక్కల పారదర్శకతే కీలకం. రైతుల పేరుతో ఉన్న బస్తాలు నిజంగా రైతులకే కేటాయించబడ్డాయా? వారు చెల్లింపులు చేశారా? బస్తాలు ఎప్పుడు బుక్ అయ్యాయి? ఎందుకు దుకాణం వద్దే నిల్వ ఉన్నాయి? వంటి అంశాలపై స్పష్టత రావాల్సిన అవసరం ఉంది.

### 600 బస్తాలు స్వాధీనం.. పోలీసులకు ఫిర్యాదు

అక్రమంగా నిల్వ ఉన్నట్లు తేలిన 600 యూరియా బస్తాలను పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి నాగార్జునకు అప్పగించినట్లు సమాచారం. అనంతరం వ్యవహారంపై ఫిర్యాదు చేయడంతో కేసును పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు.వ్యవసాయ శాఖ ఫిర్యాదు మేరకు ఎరువుల దుకాణ డీలర్ ఆడెపు సంపత్‌పై పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది.

### కేసు 600 బస్తాలకే ఎందుకు..?

ఇదే సమయంలో స్థానికంగా మరో చర్చ మొదలైంది. తనిఖీల్లో గుర్తించిన మొత్తం నిల్వ ఎంత? అందులో రైతులకు సంబంధించినదిగా నిర్ధారించినది ఎంత? అక్రమంగా ఉన్నదిగా తేలినది ఎంత? అనే వివరాలను వ్యవసాయ శాఖ అధికారికంగా వెల్లడిస్తే ఈ వ్యవహారంపై నెలకొన్న అనుమానాలకు తెరపడే అవకాశం ఉంది.ప్రభుత్వం ఎరువుల అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌పై కఠినంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో ఇలాంటి ఘటనల్లో ప్రతి బస్తాకు లెక్క చెప్పాల్సిన బాధ్యత అధికారులపైనా, డీలర్లపైనా ఉంటుంది. లేకుంటే రైతుల్లో అనుమానాలు మరింత బలపడే అవకాశం ఉంది.

### దుకాణం సస్పెన్షన్.. సీజ్ ఎందుకు కాదు..?

వ్యవసాయ శాఖ నివేదిక ఆధారంగా సదరు ఎరువుల దుకాణాన్ని మూడు వారాలపాటు సస్పెండ్ చేసినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు.అయితే అక్రమ నిల్వలు నిర్ధారణకు వచ్చిన నేపథ్యంలో దుకాణాన్ని సీజ్ చేయకుండా మూడు వారాలపాటు సస్పెండ్ చేయడంపై కూడా స్థానికంగా చర్చ జరుగుతోంది. ఎరువుల అక్రమ నిల్వల విషయంలో శాఖ నిబంధనలు ఏమిటి? ఎంత పరిమాణంలో అక్రమ నిల్వ ఉంటే లైసెన్స్ సస్పెన్షన్ లేదా రద్దుకు అవకాశం ఉంటుంది? అనే విషయాలపై వ్యవసాయ శాఖ స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

### రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయా..?

ఇదిలా ఉండగా కాసులపల్లి ఎరువుల దుకాణం వ్యవహారంలో రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయన్న ప్రచారం స్థానికంగా సాగుతోంది. అయితే ఈ ఆరోపణలకు ఇప్పటివరకు అధికారిక ధృవీకరణ లేదు.ప్రభుత్వం ఎరువుల అక్రమ విక్రయాలు, నిల్వలపై కఠినంగా వ్యవహరిస్తున్న సమయంలో అధికారులపై ఏదైనా ఒత్తిడి ఉంటే అది రైతుల ప్రయోజనాలకు నష్టం కలిగించే అవకాశం ఉంటుంది. అందువల్ల ఈ వ్యవహారంలో రాజకీయ జోక్యం ఉందా లేదా అన్నది కూడా అధికారులు స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది.

### కలెక్టర్ వద్దకు చేరిన ఫైల్..

కాసులపల్లి ఎరువుల దుకాణంలో యూరియా అక్రమ నిల్వలకు సంబంధించిన ఫైల్ ప్రస్తుతం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వద్దకు చేరినట్లు సమాచారం. వ్యవసాయ శాఖ సమర్పించిన నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.అక్రమ నిల్వల పరిమాణం, రైతుల పేరిట చూపిన నిల్వల వాస్తవికత, రికార్డుల్లోని వివరాలు, దుకాణ నిర్వహణలో నిబంధనల ఉల్లంఘన తదితర అంశాలను పరిశీలించి కలెక్టర్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. నిబంధనలు ఉల్లంఘించినట్లు నిర్ధారణ అయితే జరిమానాతో పాటు లైసెన్స్‌పై కూడా కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని సమాచారం. - దొమ్మటి రాజేష్

# క్షుద్ర పూజలు, మంత్రాలు, చేతబడుల పేరుతో అమాయకులను లక్ష్యంగా మోసాలకు పాల్పడుతున్న ముఠా

మొదటిపేజీ తరువాయి

క్షుద్ర పూజల ద్వారా తన యొక్క దీర్ఘ కాలిక వ్యాదులు పూర్తిగా నయం అవుతాయని, జీవితాంతం ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా తన పేరు పైన పూజలు చేపిస్తానని, శ్యాం కుమార్ కు క్షుద్ర పూజలు మరియు మంత్రాలు చేసే అగ్రహారం గ్రామం, వేములవాడ కు చెందిన పత్తెం లక్ష్మీరాజమ్ అనునతడు చాలా పరిచయం అని, అతడు చాలా మందికి నయం చేసాడని ఆమెను నమ్మించే విదంగా మాట్లాడగా, ఆమె శ్యాం కుమార్ యొక్క మాటలను నమ్మి లక్ష్మీరాజమ్ వద్దకు వెళ్లి కలుద్దాం అని చెప్పగా, శ్యాం కుమార్ ఆమెను ఫిబ్రవరి నెలలో సిరిసిల్ల పట్టణంలోని పాత బస్సు స్టాప్ వద్దకు తీసుకు వచ్చి లక్ష్మీరాజమ్ కు కల్పించగా, వారు వేసుకున్న పథకం ప్రకారం లక్ష్మీరాజమ్ ఆమెను తన యొక్క మాటలతో నమ్మించి, తన అనారోగ్యాన్ని నయం చేస్తామని చెప్పి, పూజల కొరకు డబ్బులు ఖర్చు అవుతాయని పూజా సామాగ్రి కొరకు 10 లక్షల రూపాయలు కావాలని చెప్పగా, ఆమె అదే రోజు 10 లక్షల రూపాయల నగదును లక్ష్మీరాజం కు ఇచ్చినది, తరువాత ఆమెను పూజల పేరుతో వివిధ స్తలాలలో తిప్పుతూ, ఇంకా పూజల కొరకు డబ్బులు కావాలని ఆమెను అడగగా, ఆమె యాదగిరి గుట్ట వద్ద 21 లక్షల రూపాయల నగదును మరియు కాశీ లో 13 లక్షల రూపాయల నగదుని లక్ష్మీరాజం కు ఇచ్చినది, తరువాత శ్యాం కుమార్ ఇచ్చిన ఎస్ బి ఐ బ్యాంకు అకౌంటు 41666383218 కు మరియు ఇతర బ్యాంకు అకౌంటు లకు విడతల వారీగా వారిద్దరూ చెప్పిన విధంగా అందాజా 62 లక్షల రూపాయల వరకు పంపినారు మరియు మిగతా కొంత డబ్బులను ఆమె చేత ఖర్చు పెట్టిన్చినారు. తరువాత ఆమె వారిద్దరి యొక్క మోసాన్ని తెలుసుకుని వారిని నిలదీస్తుందనే బయంతో భవిష్యత్తులో ఆమెను బ్లాకు మెయిల్ చేయాలనే ఉద్దేశ్యంతో ఆమెతో తెల్ల కాగితాలపైన సంతకాలు పెట్టించుకున్నారు. తరువాత ఆమె కొద్ది నెలలుగా వారి వద్దకు వస్తూ తనకు అనారోగ్యం నయం కాలేదని వారిని అడిగి, తన యొక్క డబ్బులను వాపసు ఇవ్వమని అడగగా, వారిద్దరూ కల్సి ఆమెను బెదిరించి, క్షుద్ర పూజల తో చేతబడి చేసి ఆమెను మరియు ఆమె యొక్క కుటుంబం మొత్తాన్ని చంపివేస్తామని ఆమెను బెదిరించినారు, తరువాత ఆమె ఎప్పుడు డబ్బులు అడిగినా కూడా ఆమె యొక్క పంట పొలంలో పెద్ద మొత్తంలో గుప్త నిధులు ఉన్నాయని వాటిని వెలికి తీసి ఇస్తామని ఆమెతో చెప్తూ నమ్మిన్చినారు. తిరిగి ఈ నెలలో 23 వ తీదీన ఆమె యొక్క డబ్బులను తిరిగి ఇస్తామని, సిరిసిల్ల పాత బస్సు స్టాప్ వద్దకు రమ్మని ఆమెతో అబద్దం చెప్పగా ఆమె అదే రోజు అక్కడకు వచ్చింది. కానీ వారు వెళ్ళలేదు. తదుపరి ఆమె వారిద్దరి పైన పొలిసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పొలిసు వారు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంబించి, వారిద్దరని అగ్రహారం లోని లక్ష్మీరాజమ్ ఇంటి వద్ద అదుపులోనికి తీసుకుని, వారివద్దనుండి 30,50,000/- రూపాయల నగదు, రెండు సెల్ ఫోన్ లను, క్షుద్ర పూజలు చేయుటకు వాడే రెండు బెల్లం తో తయారు చేసిన బొమ్మలను మరియు పసుపు, కుంకుమ లను స్వాదీన పరచుకుని రిమాండ్ తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. పై కేసులో నిందుతులను పట్టుకోవడంలో కృషి చేసిన డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ గణేష్ , సిబ్బంది ని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేస్తూ అనారోగ్య సమస్యలకు క్షుద్ర పూజలు, చేతబడులు, మంత్రాలు పరిష్కారం కాదని ప్రజలు గుర్తించాలి. ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు అర్హత కలిగిన వైద్యులను సంప్రదించి సరైన చికిత్స పొందాలి. పూజలు, మంత్రాలు, గుప్తనిధులు లేదా ఇతర మూఢనమ్మకాల పేరుతో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసి మోసం చేయడానికి ప్రయత్నిస్తే నమ్మకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ తెలిపారు

# అరెకటిక సంక్షేమ సంఘం భవనానికి భూమిపూజ నిర్వహించిన విప్

మొదటిపేజీ తరువాయి

సంఘం అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి అవసరమైన సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం. రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు. రాకేష్, కౌన్సిలర్లు తోట.రాజు, శేఖర్, శ్రీనివాస్, తుమ్.మధు, నాయకులు కూరగాయల. కొమురయ్య, ప్రసాద్, రమేష్, రాజు, మల్లేశం, విష్ణు, సిరిగిరి. శ్రీకాంత్, గుమ్మడి.రాజేష్ గౌడ్, దూలం.భూమేష్‌తో పాటు సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు..

# ప్రమాదలనివారణకురేడియము



## స్టిక్కర్ లు ఏర్పాట్లు

### - చందుర్తి సబ్ లఇన్స్పెక్టర్. రమేశ్

**వేములవాడ,ఆగస్టు,31:ప్రజా జ్యోతి.**



వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలం లింగంపేట గ్రామంలోని ప్రమాదాలకు అవకాశం ఉన్న బ్లాక్ స్పాట్ గుర్తించి రిఫ్లెక్టీవ్ రెడీయంలను అతికించారు.ఆయా ప్రాంతాల్లో చందుర్తి పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టడం జరిగింది.రాత్రి వేళల్లో వాహనదారులకు స్పష్టంగా కనిపించేలా రిఫ్లెక్టివ్ రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయడంతో పాటు, రహదారి పక్కన పెరిగిన పొదలు, పిచ్చి మొక్కలను తొలగించి రహదారులు స్పష్టంగా కన్పించేలా చేయడం జరిగింది.ఈముందస్తు చర్యల ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారిస్తూ, రహదారి భద్రతను మరింత మెరుగుపరచడం లక్ష్యంగా చర్యలు కొనసాగుతున్నాయి.




# లైసెన్స్‌డ్ సర్వేయర్లపై చర్యలు సరికాదు

## - పెద్దపల్లిలో 31 మంది సర్వేయర్ల లైసెన్సులు రద్దు

## - ప్రభుత్వ తీరుపై తెలంగాణ లైసెన్స్‌డ్ సర్వేయర్ల సంఘం ఆగ్రహం

## - కలెక్టరేట్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ

## - న్యాయపోరాటానికి సిద్ధమని సంఘం ప్రకటన

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 31 ప్రజా జ్యోతి**

పెద్దపల్లి జిల్లాలో 31 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్ల లైసెన్సులు రద్దు చేయడాన్ని తెలంగాణ లైసెన్స్‌డ్ సర్వేయర్ల సంఘం తీవ్రంగా ఖండించింది. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఎక్కడా లేని విధంగా పెద్దపల్లి జిల్లాలోనే పెద్ద సంఖ్యలో లైసెన్సులు రద్దు చేయడం అన్యాయమని సంఘం నాయకులు ఆరోపించారు. రద్దు నిర్ణయాన్ని వెంటనే పునఃపరిశీలించి, సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్‌కు సంఘం నాయకులు వినతిపత్రం సమర్పించారు. అనంతరం కలెక్టరేట్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అనంతరం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో లైసెన్స్‌డ్ సర్వేయర్ల జిల్లా అధ్యక్షుడు అనిల్ అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నగర రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ మాట్లాడుతూ.. ప్రజల భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం లైసెన్స్‌డ్ సర్వేయర్ల వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. 2025లో శిక్షణ ఇచ్చి లైసెన్సులు మంజూరు చేసినప్పటికీ, సర్వేయర్ల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవడం లేదని ఆరోపించారు. తగిన విధంగా పనులు అప్పగించకుండా కాలయాపన చేయడం వల్ల లైసెన్స్‌డ్ సర్వేయర్లు, వారి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు. భూముల సర్వే, రికార్డుల పరిశీలన, గ్రామ మ్యాపుల అధ్యయనం, డాక్యుమెంట్ వెరిఫికేషన్ తదితర అంశాల్లో లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను ప్రభుత్వం సమర్థవంతంగా వినియోగించుకోవాలని కోరారు. క్షేత్రస్థాయిలో భూముల వాస్తవ పరిస్థితి, సర్వే నంబర్లు, రికార్డులను సమగ్రంగా పరిశీలిస్తే భవిష్యత్తులో భూ వివాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ధరణి, భూ రికార్డులు, సాదాబైనామా తదితర అంశాల్లో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి సర్వేయర్లను భాగస్వామ్యం చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో సర్వే సేవలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లాలో 31 మంది సర్వేయర్ల లైసెన్సులు రద్దు చేయడంపై సంబంధిత అధికారుల నుంచి స్పష్టమైన వివరణ కోరామని సంఘం నాయకులు తెలిపారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు విచారణలో తేలితే చర్యలు తీసుకోవడాన్ని తాము వ్యతిరేకించబోమని స్పష్టం చేశారు. అయితే పూర్తి స్థాయి విచారణ, కారణాలను వెల్లడించకుండా లైసెన్సులు రద్దు చేయడం సరికాదని అన్నారు. సమస్యను ప్రభుత్వం పరిష్కరించకపోతే చట్టపరమైన పోరాటం చేస్తామని, అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని నాయకులు వెల్లడించారు. అర్హులైన సర్వేయర్ల లైసెన్సులను పునరుద్ధరించి, రాష్ట్రవ్యాప్తంగా లైసెన్స్‌డ్ సర్వేయర్ల వ్యవస్థను పటిష్టం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సర్వేయర్లకు స్థిరమైన ఉపాధి, ఉద్యోగ భద్రత కల్పించి, భూ పరిపాలనలో వారి సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరవింద్, రాష్ట్ర సలహాదారు గోవర్ధన్, జిల్లా నాయకులు తిరుపతి, సురేష్, గోపి, అభిలాష్ తదితరులతో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు: జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**వేములవాడ,ఆగస్ట్,31:ప్రజాజ్యోతి.**

శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (సెప్టెంబర్ 1వ తేది నుండి 30 తేదీ వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే గారు తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు,ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు, సభలు , సమావేశాలు నిర్వహించరదాని, నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు.శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.



# ఉపాధ్యాయులు వృత్తి నిబద్ధతతో పని చేయాలి

**చొప్పదండి, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):**

ఉపాధ్యాయులు వృత్తి నిబద్ధతతో పనిచేయాలని, అలాగే సామాజిక బాధ్యత కలిగి ఉండాలని చొప్పదండి మండలం రుక్మాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయుడు తుమ్మనపల్లి విద్యాసాగర్ రావు అన్నారు. తన పదవి విరమణ సందర్భంగా సోమవారం ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా ఉపాధ్యాయుల పట్ల విధేయత కలిగి ఉండాలని, బోధించే విషయాన్ని శ్రద్ధతో వినాలని చెప్పారు. ఉద్యోగ విరమణ సర్వీసులో ఉన్న ప్రతి ఉద్యోగికి తప్పదని తెలిపారు. పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనంతరం సామాజిక సేవలో పాల్గొనాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జిప్రధానోపాధ్యాయులు గట్టు శ్రీవాణి,ఉపాధ్యాయులు సముద్రాల అంజయ్య, మాధవరపు శారద, సంగనభట్ల సురేందర్, సుంకే ఉమాదేవి, బండి పెల్లి మల్లికార్జున్, ఇందిర,యశోద, జూనియర్ అసిస్టెంట్ పులి ఉదయ్ కుమార్, సి. ఆర్. పి .లు సురేందర్, రమేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# రూ.50 లక్షలతో మంథని 10వ వార్డులో రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు శ్రీకారం

**మంథని, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):**

మంథని మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా డిఎంఎఫ్ టి నిధులు రూ.50 లక్షల వ్యయంతో నూతన రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. చిల్డ్రన్స్ పార్క్ నుంచి గొడుగు బంగ్లా వరకు మిగిలిన రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్ పెంటరి రాజు తో కలిసి సోమవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా





మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ మంథని మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి మెరుగైన రవాణా, పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. నూతన రోడ్లు, డ్రైన్ల నిర్మాణం పూర్తయితే 10వ వార్డు ప్రజలకు రాకపోకల సౌకర్యం మెరుగుపడటంతో పాటు డ్రైనేజీ, పారిశుద్ధ్య సమస్యలు తగ్గి ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని చైర్మన్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ ఎల్లెంకి వంశీధర్ లు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలతో అధిక ఆదాయం పొందాలి

## - జిల్లా ఉద్యాన శాఖ అధికారి గడ్డం శ్యాం ప్రసాద్

**పెద్దపల్లి, ఆగస్టు 31 ప్రజా జ్యోతి:**

వరి సాగుకు ప్రత్యామ్నాయంగా రైతులు ఉద్యాన, వాణిజ్య పంటల సాగుపై దృష్టి సారించి అధిక ఆదాయం పొందాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ సూచించారు. ప్రభుత్వం ఉద్యాన పంటల సాగు, సూక్ష్మ సాగునీటి పద్ధతులకు అందిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మామిడి, దానిమ్మ, నిమ్మ, అరటి, బొప్పాయి, డ్రాగన్‌ఫ్రూట్ వంటి పండ్ల తోటలకు ఎకరాకు రూ.12 వేల నుంచి రూ.36 వేల వరకు రాయితీలు అందుతున్నాయని తెలిపారు. బంతి, గులాబీ, మల్లె, చామంతి తదితర పూల సాగుకు ఎకరాకు రూ.8 వేల సహాయం, ఉల్లికి రూ.8 వేలు, పసుపుకు రూ.16 వేలు, మల్చింగ్‌కు రూ.6,400 వరకు రాయితీ ఉందన్నారు.తీగజాతి కూరగాయల సాగుకు శాశ్వత పందిళ్ల నిర్మాణానికి ఎకరాకు రూ.1 లక్ష వరకు ప్రభుత్వం సహాయం అందిస్తోందన్నారు. డ్రిప్ సాగుకు రైతుల వర్గీకరణను బట్టి 70, 80, 90 శాతం, స్ప్రింక్లర్‌కు 50 శాతం వరకు రాయితీ లభిస్తుందని వివరించారు.ఆయిల్‌పామ్ సాగుకు నాలుగేళ్లలో ఎకరాకు రూ.49 వేల వరకు వివిధ రూపాల్లో సహాయం అందుతోందని, దీర్ఘకాలంలో ఎకరాకు రూ.2 లక్షల వరకు నికర ఆదాయం పొందే అవకాశం ఉందని శ్యామ్ ప్రసాద్ తెలిపారు. రైతులు తమ భూమి, నీటి వనరులు, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా పండ్ల తోటలు, ఆయిల్‌పామ్, కూరగాయలు, పూలను సమన్వయంతో సాగు



చేయాలని సూచించారు.ఉద్యాన పంటల విస్తీర్ణం పెంచడంతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచడమే ఉద్యానశాఖ లక్ష్యమని పేర్కొన్నారు. పథకాల వివరాలు, అర్హతలు, రాయితీల కోసం సమీప ఉద్యానశాఖ అధికారులను లేదా పెద్దపల్లిలోని జిల్లా ఉద్యానశాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

# 44 అంశాలకు సుల్తానాబాద్ మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం

**సుల్తానాబాద్, ఆగస్టు 31: (ప్రజా జ్యోతి)**




పట్టణ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనకు సంబంధించి సుల్తానాబాద్ పురపాలక సంఘ సాధారణ సమావేశంలో 44 అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో చైర్మన్ బిరుదు రాధాకృష్ణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.పట్టణంలో మూడు వర్షపు నీటి ఇంకుడు గుంతలు (రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్స్) నిర్మించాలని నిర్ణయించారు. వినాయక నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు చేయడంతోపాటు, వర్షాకాలంలో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు వార్డుల్లో మలాథియాన్ ఫాగింగ్, మురుగునీటిపై టెమోఫాస్ స్ప్రే చేయాలని తీర్మానించారు. తాగునీటి లీకేజీలను అరికట్టి నీటి వృథాను నియంత్రించేందుకు అవసరమైన నీటి సరఫరా సామగ్రి కొనుగోలుకు ఆమోదం



తెలిపారు.పట్టణంలో నెలకొన్న లో-వోల్టేజ్ సమస్యపై ఎన్పీడీసీఎల్ ఏఈని కౌన్సిల్ సభ్యులు కోరగా, కొత్తగా ఎనిమిది ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సుల్తానాబాద్ పరిధిలోని కుంటలు ఆక్రమణలకు గురవుతున్న నేపథ్యంలో ఇరిగేషన్, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో సంయుక్త సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించాలని కౌన్సిల్ సూచించింది. సర్వే పూర్తిచేసి నివేదిక సమర్పిస్తామని అధికారులు తెలిపారు.సమావేశంలో వైస్ చైర్పర్సన్ అంతటి పుష్పలత, కమిషనర్ రమేష్, కౌన్సిలర్లు ఈర్ల స్వరూప, గాజుల రాజమల్లయ్య, కందునూరి సమత, బాకం సాయి కిరణ్, ఊట్ల వరప్రదీప్, చింతల రాజు, తొర్రికొండ ప్రభాకర్, కల్వల శంకరమ్మ, సిద్ధ తిరుపతి, వేగోళం పద్మ, గాదాసు మంజులతోపాటు ఎన్పీడీసీఎల్, ఇరిగేషన్, అమృత్, మిషన్ భగీరథ, వైద్య, అంగన్వాడీ, మున్సిపల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంట సీతారామచంద్రస్వామి దేవస్థానం హుండీ ఆదాయం రూ.7.06 లక్షలు

**ఇల్లందకుంట, ఆగస్టు 31 (ప్రజా జ్యోతి):**

ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. 78 రోజుల కాలానికి సంబంధించిన హుండీని లెక్కించగా మొత్తం రూ.7,06,934 ఆదాయం సమకూరినట్లు దేవస్థాన అధికారులు తెలిపారు.దేవాదాయ శాఖ పరిశీలకులు పి. సత్యనారాయణ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు ప్రక్రియ నిర్వహించారు. భక్తులు స్వామివారికి సమర్పించిన కానుకలను సిబ్బంది లెక్కించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు శేషము వంశీధరాచార్యులు, మడికొండ నవీన్ కుమార్, దేవస్థాన కార్యనిర్వహణాధికారి కందుల సుధాకర్ తో పాటు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.



## బీజేపీ జిల్లా అధ్యక్షునికి కొత్తపల్లిలో ఘన స్వాగతం

**తిమ్మాపూర్, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి) :-**

బీజేపీ రాష్ట్ర పార్టీ సమావేశం నిమిత్తం సోమవారం రోజున హైదరాబాద్కు బయలుదేరిన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశంకు కొత్తపల్లి మండల బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొట్టమొదటిసారిగా కొత్తపల్లి గ్రామానికి విచ్చేసిన సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామంలోని బూత్ అధ్యక్షులు, పోలింగ్ బూత్ బాధ్యులు, కార్యకర్తలతో సమావేశమైన జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం పార్టీ కార్యక్రమాలు, సంస్థాగత బలోపేతంపై చర్చించి శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలోబీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సంఘ నరేష్ ,బీజేపీ తిమ్మాపూర్ మండల మాజీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి,జిల్లా నాయకులు గుంజేటి శివకుమార్,బీజేవైఎం మండల అధ్యక్షులు గడ్డం అరుణ్,కొత్తపల్లి గ్రామ బూత్ అధ్యక్షులు మార్క శ్రీనివాస్ బీఎల్ 2 బాధ్యులు గడ్డం లక్ష్మణ్,మార్క శ్రీకాంత్,జెల్ల విజయ్,నోముల మల్లేష్, దుంబాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పౌరహక్కుల దినోత్సవం పై అవగాహన కార్యక్రమం

**ధర్మారం, ఆగస్టు 31 (ప్రజా జ్యోతి):**

మండలంలోని కొత్తూరు గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావంపై అధికారులు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్థులకు రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులు,వాటి ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.అధికారులు మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న అసమానతలు, కుల వివక్షను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడు తన హక్కులను తెలుసుకోవడంతో పాటు ఇతరుల హక్కులను గౌరవించాలని సూచించారు.సమానత్వం, సోదరభావం, సామాజిక న్యాయం వంటి రాజ్యాంగ విలువలను ప్రజలందరూ పాటించాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ భూక్య సంగీత, ఉప సర్పంచ్ సామల నాగభూషణం, ఏపీఓ రవి, గ్రామపంచాయతీ కార్యదర్శి కవిత,జీపీఓ ఎల్లయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాంపెల్లి పోచయ్య,వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# పాలకుర్తి తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలి

## - తహసీల్దార్‌పై చర్యలకు కలెక్టర్ ఎందుకు వెనుకడుగు?

## - కలెక్టరేట్ ఎదుట టీఆర్ఎస్ ఆధ్వర్యంలో బాధితురాలి ధర్నా.. కలెక్టర్‌కు వినతిపత్రం



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 31 ప్రజా జ్యోతి:**

బతికున్న మహిళను ప్రభుత్వ రెవెన్యూ రికార్డుల్లో మృతురాలిగా నమోదు చేసి, నకిలీ ధ్రువపత్రాలు, ఫోర్జరీ రికార్డుల ఆధారంగా ఆమెకు చెందిన భూమిని ఇతరుల పేర్లకు బదలాయించిన వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ బాధితురాలు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన అనంతరం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. "రికార్డుల్లో చనిపోయినట్లు చూపించారు.. కానీ నేను బతికే ఉన్నాను. నా భూమిని నా పేరుపై తిరిగి నమోదు చేయండి" అంటూ బాధితురాలు ఇస్సావత్ సుజాత ఆవేదన వ్యక్తం చేశారు. తన భూమిని అక్రమంగా ఇతరుల పేర్లకు బదలాయించేందుకు సహకరించిన పాలకుర్తి తహసీల్దార్‌తో పాటు సంబంధిత అధికారులు, సిబ్బందిపై క్రిమినల్, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మెరుగు చందర్‌యాదవ్ మాట్లాడుతూ.. పాలకుర్తి మండలం భీమానాయక్ తండాకు చెందిన ఇస్సావత్ సుజాతకు సర్వే నంబర్ 111లో ప్రభుత్వం 24 గుంటల భూమిని కేటాయించిందన్నారు. అయితే, సుజాత బతికే ఉన్నప్పటికీ ఆమె 2006లోనే మృతి చెందినట్లు రికార్డుల్లో చూపించి, నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి భూమిని ఇతరుల పేర్లకు బదలాయించారన్నారు. సుజాత 2006లోనే మృతి చెందినట్లు రికార్డుల్లో నమోదు చేసి ఉంటే, ఆ తర్వాత జరిగిన భూ బదలాయింపు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో డిజిటల్ పాస్‌బుక్, ఆధార్ వంటి గుర్తింపు వివరాలు ఎలా ఉపయోగించబడ్డాయో అధికారులు స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వయస్సు, కుటుంబ సభ్యుల వివరాల్లో మార్పులు చేశారా? మృతుల పేర్లతో రికార్డులు సృష్టించారా? ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, డెత్ సర్టిఫికెట్ల జారీ ప్రక్రియలో అక్రమాలు జరిగాయా? అనే అంశాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కోరారు. ఈ వ్యవహారంలో వాస్తవాలు వెలుగులోకి రావాలంటే సంబంధిత రెవెన్యూ రికార్డులు, కంప్యూటర్ డేటా, అధికారుల లాగిన్ వివరాలు, ఆడిట్ లాగ్స్, సర్వర్ లాగ్స్‌ను భద్రపరచాలని చందర్‌యాదవ్ కోరారు. డేటాలో మార్పులు ఎప్పుడు, ఎవరి లాగిన్ ద్వారా జరిగాయో గుర్తించేందుకు ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలకు చెందిన అధికారులు లేదా సిబ్బంది పాత్ర ఉన్నట్లు తేలితే ఏసీబీ లేదా విజిలెన్స్ ద్వారా స్వతంత్ర ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని అన్నారు. విచారణలో అక్రమాలు, అవినీతికి పాల్పడినట్లు నిర్ధారణ అయితే సంబంధిత అధికారులపై సస్పెన్షన్‌తో పాటు ఉద్యోగం నుంచి తొలగించే స్థాయిలో కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న పాలకుర్తి తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవడంలో జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని చందర్‌యాదవ్ విమర్శించారు. ఆరోపణలకు సంబంధించిన ఆధారాలు ఉన్నప్పటికీ చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో కలెక్టర్ ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బాధితురాలికి న్యాయం జరిగేలా వెంటనే విచారణ చేపట్టి, భూమిని తిరిగి ఆమె పేరుపై నమోదు చేయడంతో పాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ధర్నాలో బాధితురాలు ఇస్సావత్ సుజాతతో పాటు పాలకుర్తి మండలానికి చెందిన రైతులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మానగర్ లో సామాజిక పించిన్ల దరఖాస్తులు స్వీకరన

**తిమ్మాపూర్, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి) :-**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మ నగర్ గ్రామంలో సోమవారం సామాజిక పింఛన్ల దరఖాస్తులు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వీకరించారు. అర్హులైన ప్రతి ఒక్క పింఛనిదారుకి పింఛన్లు అందేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్, కారోబార్ జవహర్, అంగన్వాడి టీచర్లు చెట్టి పద్మ, అంబికా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## - సిఐటియు జిల్లా అధ్యక్షులు

## - ఎల్లారెడ్డి



**కోనరావుపేట, ఆగస్టు.31(ప్రజాజ్యోతి)**

కోనరావుపేట మండలంలోని బీడీ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఎన్నికలకు ముందు బీడీ కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయకుండా మోసం చేస్తే ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎల్లరెడ్డి మాట్లాడుతూ, బీడీ కార్మికులకు పెన్షన్లు అందించకుండా ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి గుర్తులేవా అంటూ ఎద్దేవా చేశారు. బీడీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి, వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కోనరావుపేట ఎంపీడీఓ స్నిగ్ధకు వినతిపత్రం సమర్పించారు. బీడీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వానికి నివేదిక పంపి తగిన చర్యలు తీసుకునేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మికుల జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మ, బీడీ కార్మికులు జ్యోతి, రూప, తార, బీడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి

మంగళవారం 01 సెప్టెంబర్ 2026

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు అధ్యాపకులే బాటలు

## ఉద్యోగులకు పదవీ విరమణ సహజమే

### - ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి సేవలు అభినందనీయం

### - ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

**సుల్తానాబాద్ ఆగస్టు 31 (ప్రజా జ్యోతి)**



విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపి, వారు ఉన్నత స్థాయికి ఎదిగేలా బాటలు వేసేది అధ్యాపకులేనని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కాల్వ రామచంద్రారెడ్డి పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ.. ఉద్యోగులకు పదవీ విరమణ సహజమేనని, అయితే నిబద్ధతతో పనిచేసిన రామచంద్రారెడ్డి సేవలు అభినందనీయమన్నారు. విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యమిస్తూ విద్యార్థులను జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించడం ప్రశంసనీయమన్నారు. సుల్తానాబాద్ కళాశాలలో చదివిన అనేక మంది నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. త్వరలో సుల్తానాబాద్‌లో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారని, రామచంద్రారెడ్డికి అవకాశం ఉంటే ముఖ్యమంత్రితో మాట్లాడి ఆయన సేవలను వినియోగించుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తాను కూడా ఈ కళాశాలలో విద్యాభ్యాసం చేశానని, విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని పేర్కొన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన కాల్వ రామచంద్రారెడ్డి, రమాదేవి దంపతులను అతిథులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పెద్దపల్లి డీఐఓ కల్పన, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్యగౌడ్, కరీంనగర్ టీఎన్‌జీవో అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి, సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలతతోపాటు వివిధ జిల్లాల నుంచి వచ్చిన కళాశాలల ప్రిన్సిపాళ్లు, స్పోర్ట్స్ క్లబ్ ప్రతినిధులు, అధ్యాపక బృందం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఇన్‌చార్జి ఈఓగా బి.సదయ్య బాధ్యతల స్వీకరణ

**ఇల్లందకుంట, ఆగస్టు 31 (ప్రజా జ్యోతి):**

దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఇన్‌చార్జి కార్యనిర్వహణ అధికారిగా బి.సదయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇన్‌చార్జి కార్యనిర్వహణ అధికారిగా విధులు నిర్వహించిన శ్రీ కె.సుధాకర్ నుంచి బి.సదయ్య బాధ్యతలు స్వీకరించారు. బి.సదయ్య ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా ఓదెల లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. దేవస్థాన సిబ్బంది నూతన ఇన్‌చార్జి కార్యనిర్వహణ అధికారికి అభినందనలు తెలిపారు.



# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### - రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ,ఆగస్ట్,31:ప్రజాజ్యోతి.**



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన, ఇందిరమ్మ రాజ్యం 1000 రోజులు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం సమాన ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు..వేములవాడ రూరల్, అర్బన్ మండలంలో నూతనంగా ఎంపికైన మండల, గ్రామ కాంగ్రెస్ కమిటీ సభ్యులను అభినందించారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం భారీగా అప్పుల్లో కూరుకుపోయిందన్నారు.. ఆర్థిక పరిస్థితులు ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తోందన్నారు...మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 25 లక్షలకు పైగా రైతు కుటుంబాలకు రూ.20,650 కోట్ల రుణమాఫీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేశామని తెలిపారు. పేదలకు కొత్త రేషన్ కార్డులు అందించి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు..గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్ల పేరుతో ప్రజలను మభ్యపెట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి దశలో 3,500, రెండో దశలో 2,000 ఇళ్లను మంజూరు చేసి పేదలకు ఇళ్ల నిర్మాణం చేపడుతోందన్నారు.ప్రభుత్వంపై బీఆర్ఎస్, బీజేపీలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు..ప్రతిపక్షాలకు ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ఉందని, అయితే అసత్య ప్రచారం చేసే హక్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు..ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చే పిలుపులు, ప్రసంగాలను ప్రజలకు చేరేలా ప్రచారం చేయాలన్నారు.



ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని వాస్తవాలతో తిప్పికొట్టేందుకు సోషల్ మీడియాను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు.గ్రామస్థాయిలో వచ్చే సమస్యలు, ప్రతిపక్షాల ప్రచారానికి సంబంధించి వాస్తవ సమాచారంతో సమాధానం ఇవ్వాలని, అవసరమైతే మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, తనను సంప్రదించి సరైన సమాచారాన్ని తీసుకొని ప్రజలకు వివరించాలని తెలిపారు.తెలంగాణలో చేపడుతున్న కులగణన వంటి కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు రోల్‌మోడల్‌గా నిలిచేలా ముందుకు సాగుతోందన్నారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మండల, జిల్లా, గ్రామ కమిటీ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కోసం గతంలో పనిచేసిన నాయకులు, కార్యకర్తల సేవలను అభినందించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సోషల్ మీడియాను విస్తృతంగా వినియోగించాలని సూచించారు. ప్రతి గ్రామ నాయకుడు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్ వేదికల్లో చురుకుగా ఉండాలని కోరారు...

# 32 ఏజెండా అంశాలకు కౌన్సిల్ ఆమోదం

## - పార్టీలకు అతీతంగా పట్టణాభివృద్ధి: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

## - వర్షాకాలంలో పారిశుద్ధ్య, డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు

## - పట్టణంలో 15 వేల మొక్కలను పంపిణీ చేసిందుకు నిర్ణయం

## - రూ. 94 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు నిర్ణయం

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో శరవేగంగా పట్టణ అభివృద్ధి

**వేములవాడ,ఆగస్ట్,31:ప్రజాజ్యోతి.**




వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన సోమవారం కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. వేములవాడ పట్టణ ప్రగతి, మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణే ధ్యేయంగా అధికారులు సభ ముందుకు తీసుకొచ్చిన 32 ఏజెండా అంశాలను సభ్యులందరూ సమగ్రంగా చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా 15వ ఆర్థిక సంఘం నిధుల కింద రూ. 94 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో 15,000 మొక్కలను పంపిణీ చేసేందుకు నిర్ణయించారు. ప్రతి ఇంటికి రెండు మొక్కలు అందించేలా రూ. 15 లక్షలు కేటాయిస్తూ కీలక తీర్మానం చేశారు.సమావేశం ముగిసిన అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు విలేకరులతో మాట్లాడారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా వేములవాడ పట్టణ అభివృద్ధే లక్ష్యంగా తమ కౌన్సిల్ పనిచేస్తోందని స్పష్టం చేశారు. స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ, మార్గదర్శకత్వంతో మున్సిపాలిటీకి అవసరమైన ప్రత్యేక నిధులను సమకూర్చుకుంటున్నామని తెలిపారు. పట్టణంలో రోడ్లు, మురుగు కాలువలు, తాగునీరు వంటి ప్రాథమిక సదుపాయాలను మెరుగుపరచడానికి వేగవంతంగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు.ప్రస్తుతం వర్షాకాలం నడుస్తున్నందున పట్టణ ప్రజలు ఆరోగ్య విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని చైర్మన్ కోరారు. వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పురపాలక వర్గాలు క్షేత్రస్థాయిలో ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా పారిశుద్ధ్య లోపం తలెత్తకుండా, ఎక్కడా డ్రైనేజీలు పొంగిపోకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి వార్డులో కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ఫాగింగ్, బ్లీచింగ్ పిచికారీ పనులు చేపట్టాలని సూచించారు. సీసనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలన్నారు. అలాగే రాత్రి వేళల్లో వీధి దీపాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కౌన్సిలర్లు, అధికారులు సమన్వయంతో సాగుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ మున్సిపల్ కమిషనర్ లోకేష్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# విముక్తి జాతుల సంక్షేమానికి పెద్దపీట

## - అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి






**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 31( ప్రజాజ్యోతి )**

విముక్తి జాతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు.కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం విముక్తి జాతుల దినోత్సవాన్ని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో అణిచివేతకు గురైన సంచార జాతులకు 1952 ఆగస్టు 31న విముక్తి లభించిందని తెలిపారు. సంచార, అర్ధసంచార జాతుల సామాజిక ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. విద్యా, ఉపాధి,సామాజిక భద్రత వంటి రంగాల్లో వారి కోసం అమలు చేస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అనిల్ ప్రకాష్, మందుల కుల సంఘము జిల్లా అధ్యక్షులు పేరాల రామస్వామి, మేదరి కుల సంఘము జిల్లా అధ్యక్షులు ఆకుల రమేష్,గడ వంశీయ కుల సంఘము జిల్లా అధ్యక్షులు అనిల్, కున పులి కుల సంఘము జిల్లా అధ్యక్షులు బి సత్యనారాయణ, వీరాముస్టి కుల సంఘము నుండి కే వీరయ్య, మేదరి కుల సంఘము నుండి బి వేణుగోపాల్,,గంగిరెద్దుల కుల సంఘము నుండి చిన్న కొమురయ్య, వంశరాజ్ కుల సంఘము నుండి లింగస్వామి, వివిధ సంచార, అర్ధసంచార కులాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# త్రీటౌన్ పోలీస్ స్టేషన్ సీపీ ఆకస్మిక తనిఖీ



**కరీంనగర్ క్రైం, ఆగస్టు 31,(ప్రజాజ్యోతి):**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు,రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి,సిబ్బంది విధుల నిర్వహణపై ఆయన సమగ్రంగా పరిశీలించారు.స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాధీనంలో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్న కమిషనర్,సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించిన విధులు,బాధ్యతల నిర్వహణపై ఆరా తీశారు.పోలీస్ స్టేషన్ రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించడంతో పాటు నమోదైన కేసుల వివరాలను ఎప్పటికప్పుడు సీసీటీఎన్ఎస్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.తెలంగాణ పోలీస్ శాఖ సాంకేతిక పరిజ్ఞాన వినియోగంలో భాగంగా అందుబాటులోకి తీసుకువచ్చిన సీసీటీఎన్ఎస్-2.0,పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఈ-సమన్లు, టీఎస్-కాప్,హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్‌డాటమ్,ఐరాడ్,దర్పణ్, సీఈఐఆర్,సైబర్ క్రైమ్‌కు సంబంధించిన ఆర్థిక, ఆర్థికేతర నేరాల సాఫ్ట్‌వేర్,సీడీఆర్ తదితర అన్ని అప్లికేషన్లపై సిబ్బంది పూర్తి స్థాయిలో పట్టు సాధించాలని సూచించారు.వీటిని రోజువారీ విధుల్లో విస్తృతంగా వినియోగించాలని ఆదేశించారు.అనంతరం ఎఫ్ఐఆర్ ఇండెక్స్‌ను పరిశీలించిన సీపీ,పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించారు.కేసుల పెండింగ్‌కు గల కారణాలను తెలుసుకుని,దర్యాప్తులను వేగవంతం చేసి కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. నమోదవుతున్న సైబర్ నేరాల వివరాలను అడిగి తెలుసుకుంటూ,నేరాల నియంత్రణలో విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని




ప్రాంతాలను సెక్టార్లు,సబ్‌సెక్టార్లుగా విభజించి, వాటికి గ్రామ,ప్రాంత పోలీస్ అధికారులను (వీపీఓలు) కేటాయించడం ద్వారా ప్రజలకు పోలీసుల అందుబాటును మరింత పెంచాలని ఆదేశించారు.రౌడీ షీటర్లు,హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను నిరంతరం గమనించాలని,ప్రతి నెలా వారికి సంబంధించిన తాజా సమాచారాన్ని రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ స్పష్టం చేశారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరితో సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.ఈ ఆకస్మిక తనిఖీలో కరీంనగర్ త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ తిరుమల్ గౌడ్‌తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,

# గుండారంలో పౌరహక్కుల దినోత్సవం

**- ఎస్సీ ఎస్టీ అంటరాని తను నిర్మూలన....**

**- గ్రామ సర్పంచ్ సరోజా చంద్రు నాయక్.....**

**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 31 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గుండారం గ్రామంలో సోమవారం రోజు పౌర హక్కుల దినోత్సవం మరియు అంటరాని తనం నిర్మూలన కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ మూడవ సరోజ చంద్రనాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఎస్టి, ఎస్టీ నిర్మూలన అంటరానితరాన్ని నిర్మూలించే లక్ష్యంగా ప్రభుత్వ పథకాల గురించి సద్వినియోగం చేసుకోవాలని ఉప సర్పంచ్ జెట్టి కిషన్ పాలకవర్గ సభ్యులు సభ్యులు ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధికారులు ఎస్సై చంద్రశేఖర్ జిపిఓ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ గా - తూడి లచ్చన్న

**గంగాధర ఆగస్టు 31: (ప్రజా జ్యోతి):**

గంగాధర మండలం మల్లాపూర్ ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లిమిటెడ్ (రి.నెం. ఖ259) నూతన చైర్మన్‌గా తూడి లచ్చన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారులు హాజరై ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసి, నూతన చైర్మన్‌కు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు, మత్స్యకారులు తూడి లచ్చన్న కు అభినందనలు తెలిపారు.సంఘం అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తానని చైర్మన్ తూడి లచ్చన్న తెలిపారు.





# ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం అందించిన సామాజిక వేత్త తూడి లచ్చయ్య


**గంగాధర ఆగస్టు 31: (ప్రజా జ్యోతి):**

గంగాధర మండలం మధురనగర్ గ్రామంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితులు కరీంనగర్లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నరు. విషయం తెలుసుకున్న సామాజిక వేత్త తూడి లచ్చయ్య ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పడంతో పాటు చికిత్సకు ఆర్థికంగా అండగా నిలిచారు.ఈ సందర్భంగా చేల్లోజీ వెంకటాచారి గారికి ₹10,000/-, అతికం మమత గారికి ₹5,000/-, చొప్పదండి శైలజ గారికి ₹5,000/- చొప్పున మొత్తం ₹20,000/- ఆర్థిక సహాయం అందించారు.ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ, కష్టాల్లో ఉన్న కుటుంబాలకు భరోసా కల్పిస్తున్న తూడి లచ్చయ్యా సేవా భావం అభినందనీయం అని పలువురు నాయకులు అభినందించారు. ఆపదలో అండగా... ఆత్మీయతలో ముందుగా... సేవే లక్ష్యంగా తూడి లచ్చయ్య కొనసాగుతున్నారు.

# నకిలీ పత్రాల ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలి

## - ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్

## జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్


ALL INDIA FORWARD BLOC (AIFB)
అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్
31 AUG 2026

**కరీంనగర్, ఆగస్టు 31( ప్రజాజ్యోతి )**

: కరీంనగర్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో చేపట్టిన డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ కో–ఆర్డినేటర్ పోస్టు నియామక ప్రక్రియపై సమగ్ర విచారణ జరపాలని అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ డిమాండ్ చేశారు.2024 ఫిబ్రవరి 27న విడుదలైన నోటిఫికేషన్‌లో డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ కో–ఆర్డినేటర్ కాంట్రాక్ట్ పోస్టు భర్తీకి సంబంధించి నిబంధనలకు విరుద్ధంగా అక్రమాలు జరిగాయనే ఆరోపణలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థి జాప లత సమర్పించిన విద్యార్హత ధ్రువపత్రాలపై నకిలీ, బోగస్ పత్రాల ఆరోపణలు ఉన్నందున అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెల్లడించాలని కోరారు.ఈ అంశానికి సంబంధించి తమ వద్ద ఉన్న ఆధారాలు, పత్రాలను అధికారుల పరిశీలన కోసం సమర్పిస్తున్నామని బండారి శేఖర్ తెలిపారు. విద్యార్హత, ఇతర ధ్రువపత్రాలను సంబంధిత విశ్వవిద్యాలయాలు, అధికారిక సంస్థల ద్వారా ధృవీకరించాలని డిమాండ్ చేశారు.విచారణలో పత్రాలు నకిలీవని లేదా తప్పుడు సమాచారం సమర్పించినట్లు నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, అక్రమంగా ప్రభుత్వ నిధుల రూపంలో జీతభత్యాలు పొందినట్లు తేలితే వాటి రికవరీపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఫోర్జరీ, మోసం వంటి నేరాలకు సంబంధించిన అంశాలు నిర్ధారణ అయితే చట్టపరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.అలాగే నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగినట్లు తేలితే సదరు నియామకాన్ని రద్దు చేసి, నోటిఫికేషన్‌లోని నిబంధనలు, అర్హతలు, మెరిట్ ఆధారంగా తదుపరి చర్యలు చేపట్టాలని బండారి శేఖర్ డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత, నిబంధనల అమలు అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. నకిలీ పత్రాలు లేదా తప్పుడు సమాచారంతో ఉద్యోగం పొందినట్లు నిర్ధారణ అయితే అర్హులైన అభ్యర్థులకు అన్యాయం జరగడంతో పాటు ప్రభుత్వ వ్యవస్థపై ప్రజల నమ్మకం దెబ్బతింటుందని అన్నారు.తాము సమర్పించిన ఆధారాలపై నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి నిజానిజాలను వెల్లడించాలని, తప్పిదాలు నిర్ధారణ అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని బండారి శేఖర్ కోరారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి

## - ఎల్లారెడ్డిపేట ఎస్సై రమేష్ గౌడ్...

**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 31(ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని పదిరా గ్రామంలో సోమవారం కమ్యూనిటీ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట ఎస్సై ఎన్ రమేష్ పాల్గొని గ్రామ ప్రజలకు పలు సూచనలు చేశారు .ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని గుర్తు తెలియని లింకులను ఓపెన్ చేయవద్దని ఫోన్ కాల్స్ మెసేజ్లను నమ్మవద్దు వ్యక్తిగత వివరాలు బ్యాంక్ ఖాతా వివరాలను ఫోన్లో ఓటీపీలు చెప్పవద్దని సూచనలు చేశారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని లైసెన్స్ కలిగి ఉండాలని మద్యం గాంజా వంటి వాడ రాదని తాగి డ్రైవింగ్ చేయవద్దని యువతకు వివరించారు.



# నర్సింగాపూర్ పంచాయతీలో సిబ్బంది నోటీసులపై విచారణ

## - కార్యదర్శిపై ఎంపీడీవో ఆగ్రహం.. ఇకపై సమన్వయంతో పనిచేయాలని హెచ్చరిక

**ధర్మారం,ఆగస్టు 31 (ప్రజా జ్యోతి):**




మండలంలోని నర్సింగాపూర్ గ్రామపంచాయతీ సిబ్బందికి కార్యదర్శి ఎండీ నయీం నోటీసులు జారీ చేసిన వ్యవహారంపై సోమవారం గ్రామపంచాయతీ ఆవరణలో విచారణ చేపట్టారు.ఎంపీడీవో వి. సుమలత ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, గ్రామస్తుల సమక్షంలో ఈ విచారణ నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యదర్శి తీరుపై ఎంపీడీవో ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తూ గ్రామంలోని సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించాలని కార్యదర్శిని హెచ్చరించారు. కార్యదర్శి,పంచాయతీ సిబ్బంది ఇకపై పరస్పర సమన్వయంతో కలిసి పనిచేస్తారని ఎంపీడీవో తెలిపారు.అయితే గ్రామపంచాయతీకి సంబంధించిన సమాచారం కోసం అడిగినప్పటికీ కార్యదర్శి తమకు వివరాలు ఇవ్వడం లేదని పలువురు వార్డు సభ్యులు విచారణ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.పంచాయతీ వ్యవహారాల్లో పారదర్శకత పాటించాలని వారు కోరారు.కాగా, సిబ్బందికి నోటీసులు జారీ చేయడంలో కార్యదర్శి తప్పిదం ఉన్నట్లు విచారణలో తేలడంతో నోటీసులను వెనక్కి తీసుకున్నట్లు ఎంపీడీవో వి. సుమలత వెల్లడించారు.

### క్షమాపణ చెప్పాలని బీజేపీ నాయకుల డిమాండ్

ఈ వ్యవహారంపై బీజేపీ నాయకులు స్పందిస్తూ.. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా కార్యదర్శి నయీం వ్యవహరించారని ఆరోపించారు. హిందువుల పండుగ అయిన రాఖీ పౌర్ణమి రోజున గ్రామపంచాయతీ సిబ్బందికి నోటీసులు జారీ చేయడం సరికాదని,ఇది హిందువులను అగౌరవపరచడమేనని అన్నారు.కార్యదర్శి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని,లేనిపక్షంలో రోడ్డుపై బైఠాయించి నిరసన చేపడతామని హెచ్చరించారు.దీనిపై కార్యదర్శి నయీం స్పందిస్తూ.. “నా వల్ల ఏదైనా పొరపాటు జరిగి ఉంటే క్షమించండి” అని తెలిపారు. దీంతో విచారణలో ఇరువర్గాల మధ్య నెలకొన్న వివాదానికి పరిష్కారం చూపేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మేడవెని శ్రీనివాస్, సందనవేణి లక్ష్మణ్ మండల ప్రధాన కార్యదర్శి గొనె సాయి,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దండవేణి తిరుపతి,ఐటీ సెల్ కన్వీనర్ కొక్కుల బాలకృష్ణ,బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు గుండ. వెంకటరెడ్డి,కార్యదర్శి చీకట్ల రాజశేఖర్,అకుల లచ్చన్న,సూత్రపు మహేష్, యువకులు పాల్గొన్నారు

# పౌర హక్కుల దినోత్సవం పై అవగాహన కార్యక్రమం

**కొనరావుపేట, ఆగస్టు.31(ప్రజాజ్యోతి)**

కోనరావుపేట మండల కేంద్రంలో పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వేచ్ఛ, సమానత్వం,సోదర భావం పై అధికారులు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమాజంలో కులవివక్ష, అంటరానితనం నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్థానిక అధికారులు,



ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మస్కూరి కాశీరాం, మాట్లాడుతూ. చట్టాలపై అవగాహన: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలు మరియు పౌర హక్కుల పరిరక్షణపై ప్రతి పౌరుడూ స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమానత్వం సోదరభావం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలందరూ కులమతాలకు అతీతంగా సమైక్యంగా ఉండాలని, బాధితులకు తక్షణ న్యాయం అందించేలా చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.ప్రభుత్వ పథకాలు: దళిత, గిరిజన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగంచేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాములు,ఆర్ఐ సంతోష్ ,ఉప సర్పంచ్ జింక రేవతి, ఏఈఓ రమేష్, పంచాయతీ కార్యదర్శి జిపిఓ వార్డు సభ్యులు వివిధ సంఘాల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారూ.

# ఫాం పండ్ నీటి నిల్వ పనులు ప్రారంభం

**గంగాధర ఆగస్టు 31: (ప్రజా జ్యోతి)**

గంగాధర మండలం రంగారావుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో సోమవారం ఉపాధి హామీ పనులలో భాగంగా ఫాం పండ్ నీటి నిల్వ పనులను సర్పంచ్ దాసరి శంకరయ్య ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ఈ పంట కుంటల ద్వారా వర్షపు నీరు నిల్వ ఉండి, చుట్టుపక్కల ప్రాంతాల్లో భూగర్భ జల మట్టం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధ్యవ బహదూర్ రెడ్డి, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.





# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

## - ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి:

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):**

ప్రజల నుంచి అందే అర్జీలను సత్వరమే పరిష్కరించాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వాటిని పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన రాజవ్వ తన ఇద్దరు కుమారులు తనను పోషించడం లేదని, తన సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై జిల్లా సంక్షేమ అధికారికి దరఖాస్తును పంపించి, సీనియర్ సిటిజన్ల చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన బి. రజిత తాను వృత్తి విద్యలో ఏఎన్ఎం కోర్సు పూర్తి చేశానని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న ఏఎన్ఎం పోస్టును ఔట్‌సోర్సింగ్ ద్వారా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై సంబంధిత సొసైటీకి లేఖ రాసి, అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జాంపేట గ్రామానికి చెందిన పుల్లూరు పద్మ తనకు వస్తున్న ఒంటరి మహిళల పింఛన్ నిలిపివేశారని, తిరిగి పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి లేఖ రాసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.మంథని మండలం పుట్టపాక గ్రామానికి చెందిన ఓ మహిళ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా తనకు చెందిన 46 గుంటల భూమి పోతుండగా, రికార్డుల్లో 47 గుంటలుగా తప్పుగా నమోదు చేశారని, దానిని సవరించి తనకు చెందిన భూమిని రక్షించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై తహసీల్దార్‌కు లేఖ రాసి అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 10 దరఖాస్తులు

**ధర్మారం, ఆగస్టు 31 (ప్రజా జ్యోతి):**

ధర్మారం మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 10 దరఖాస్తులు అందినట్లు ఎంపీడీవో వి.సుమలత తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం కోరుతూ దరఖాస్తులు సమర్పించారు.అందిన దరఖాస్తుల్లో 07 రెవెన్యూ శాఖకు, 03 పంచాయతీరాజ్ శాఖకు సంబంధించినవిగా అధికారులు తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు దరఖాస్తులను పరిశీలించి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.



# రూ.50 లక్షలతో కంపోస్టింగ్ షెడ్ నిర్మాణానికి శ్రీకారం

## - పారిశుద్ధ్య కార్మికులను ప్రోత్సహించాలి- అభివృద్ధిపై కౌన్సిలర్లు దృష్టి సారించాలి

## - ప్రజలకు అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా సేవలందించాలి

## - ప్రభుత్వ విప్ విజయరమణారావు

**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 31 ప్రజా జ్యోతి:**

పెద్దపల్లి పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు రూ.50 లక్షల నిధులతో కంపోస్టింగ్ షెడ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సోమవారం పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామంలోని డంపింగ్ యార్డు వద్ద స్టేట్ ఫైనాన్స్ కమిషన్ (ఎస్ఎఫ్‌సీ) నిధులతో నిర్మించనున్న డీఆర్‌సీసీ, కంపోస్టింగ్ షెడ్‌కు రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు శంకుస్థాపన చేశారు.అనంతరం పెద్దపల్లి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేసి, వన మహోత్సవంలో భాగంగా మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను ప్రోత్సహిస్తూ వారికి అవసరమైన సహకారం అందించాలని సూచించారు.అనంతరం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సాధారణ సమావేశానికి విజయరమణారావు ముఖ్య అతిథిగా హాజరై పట్టణ అభివృద్ధిపై అధికారులకు, కౌన్సిలర్లకు పలు సూచనలు చేశారు. రాఘవాపూర్ డంపింగ్ యార్డు వద్ద రూ.50 లక్షలతో నిర్మించనున్న డీఆర్‌సీసీ, కంపోస్టింగ్ షెడ్‌కు సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. నిర్మాణాన్ని రాబోయే ఆరు నెలల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మున్సిపల్ కమిషనర్, చైర్మన్‌కు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని విజయరమణారావు తెలిపారు. పథకంలో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి, శుభాష్‌నగర్‌లో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించామని చెప్పారు. రానున్న రోజుల్లో రెండో విడతలో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. అర్హులైన ఆర్పీలకు కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.పెద్దపల్లి పట్టణంలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, పట్టణ ప్రజల సహకారంతో జెండా చౌరస్తా నుంచి మసీదు చౌరస్తా వరకు రహదారి విస్తరణ పనులు చేపడుతున్నామని తెలిపారు. దసరా నాటికి రహదారి పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# మండల పరిషత్ లో ప్రజావాణి కార్యక్రమం

- ఎంపీడీవో.

సురేందర్ కుమార్.

**కాల్వశ్రీరాంపూర్ ఆగస్టు 31 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని .మండల పరిషత్తు కార్యాలయంలో. ఎంపీడీవో సురేందర్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం రోజున ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి పలు సమస్యలపై ఆరు దరఖాస్తులు వచ్చినట్లు ఆయన వివరించారు. కిష్టంపేట్ గ్రామానికి చెందిన పల్లెర్ల చక్రపాణి కి చెందిన ఓకే ఇంటికి రెండు ఇంటి నంబర్లు నంబర్లు వేశారని వాటిని తొలగించా లని ప్రజావాణిలో ఆయన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. వివిధ శాఖల అధికారులు. ఆఫీసు సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.



# లాడ్జిలో వ్యక్తి ఆత్మహత్య

**కరీంనగర్ క్రైం, ఆగస్టు 31,(ప్రజాజ్యోతి):**

నగరంలోని ఓ లాడ్జిలో వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వేములవాడకు చెందిన నరాల కార్తీక్ (33) ఆదివారం సాయంత్రం కరీంనగర్‌కు పని నిమిత్తం వెళుతున్నానని భార్యకు చెప్పి తన కారులో బయలుదేరాడు.రాత్రి సమయంలో భార్య పలుమార్లు ఫోన్ చేసినప్పటికీ కార్తీక్ స్పందించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై అతని కోసం కరీంనగర్‌లో గాలింపు చేపట్టారు.సోమవారం ఉదయం అల్కాపూరి కాలనీలోని ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో ఉన్న పుల్లల లాడ్జి వద్ద అతని కారు కనిపించడంతో కుటుంబ సభ్యులు లాడ్జి సిబ్బందిని సంప్రదించారు లాడ్జిలోని ఓ గదిలో కార్తీక్ సీలింగ్ ఫ్యాన్‌కు బెడ్‌షీట్‌తో ఉరివేసుకుని మృతి చెందినట్లు గుర్తించారు.సమాచారం అందుకున్న కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.ప్రాథమిక విచారణలో కార్తీక్ గతంలో చిట్టీల వ్యాపారం నిర్వహించగా నష్టాలు రావడంతో, గత మూడు సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నట్లు తెలిసింది.ఆ వ్యాపారంలోనూ నష్టాలు రావడం,అప్పులు పెరగడంతో ఆర్థిక ఇబ్బందులకు గురైనట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు.ఈ కారణాలతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు భార్య ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతిపై తమకు ఎటువంటి అనుమానం లేదని కుటుంబ సభ్యులు తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కరీంనగర్ టౌన్ సీఐ రామ్ చందర్ రావు తెలిపారు.



# మూఢనమ్మకాల పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తున్న వారిపై పోలీసుల దాడులు కేసులు నమోదు



**వేములవాడ,ఆగస్ట్,31:ప్రజాజ్యోతి.**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, వేములవాడ డీఎస్పీ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణ సీఐ శ్రీ బి. వీరప్రసాద్, రూరల్ సీఐ శ్రీనివాస్, వేములవాడ సబ్ డివిజన్ ఎస్ఐలు రమేష్, రామ్మోహన్, శ్రీనివాస్, రాహుల్ రెడ్డి పోలీసు సిబ్బంది కలిసి చీర్లవంచ, అగ్రహారం, తెట్టెకుంట గ్రామాల్లో మూఢనమ్మకాల పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తులపై ప్రత్యేక దాడులు నిర్వహించారు.

గుప్తనిధులు, మూలికలు, తాయిత్తులు, పసుపు, కుంకుమ తదితర పూజా సామగ్రిని ఉపయోగిస్తూ, ప్రజలను నమ్మించే విధంగా పూజలు నిర్వహించి వారి వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. అదేవిధంగా, తమను తాము పెద్ద పూజారులుగా పరిచయం చేసుకుంటూ వివిధ సమస్యలను పరిష్కరిస్తామని, దీర్ఘకాలిక వ్యాధులను నయం చేస్తామని చెప్పి నాటు వైద్యం చేస్తూ అమాయక ప్రజలను మోసం చేసి డబ్బులు వసూలు చేస్తున్న వారి ఇళ్లపై పోలీసులు సోదాలు నిర్వహించారు.ఈ సోదాల్లో నాటు వైద్యానికి సంబంధించిన మూలికలు, తాయిత్తులు, పసుపు, కుంకుమ ప్యాకెట్లు మరియు వివిధ రకాల పూజా సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేపట్టారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, అనారోగ్య సమస్యలకు క్షుద్రపూజలు, చేతబడులు, మంత్రాలు, తాయిత్తులు లేదా మూఢనమ్మకాలు పరిష్కారం కాదని ప్రజలు గుర్తించాలని సూచించారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు అర్హత కలిగిన వైద్యులను సంప్రదించి సరైన వైద్య చికిత్స పొందాలని తెలిపారు.అలాగే, పూజలు, మంత్రాలు, గుప్తనిధులు, తాయిత్తులు, మూలికలు లేదా ఇతర మూఢనమ్మకాల పేరుతో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసి మోసం చేయడానికి ప్రయత్నిస్తే నమ్మకుండా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచిం చారు.ప్రజలు మూఢనమ్మకాలకు లోనుకాకుండా అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి మోసాలకు పాల్పడే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని పోలీసులు కోరారు.

# చెరువుల అత్యవసర మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

## - రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## - ఇరిగేషన్ అధికారులతో చెరువులపై సమీక్ష సమావేశం





**వేములవాడ,ఆగస్ట్,31:ప్రజాజ్యోతి.**

వేములవాడ నియోజకవర్గ పరిధిలోని చెరువుల పరిస్థితిపై సోమవారం వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వేములవాడ నియోజకవర్గంలోని మొత్తం 394 చెరువులను పరిశీలించి, వాటిలో దెబ్బతిన్న చెరువులకు అత్యవసరంగా చేపట్టాల్సిన మరమ్మతు పనులను గుర్తించారు.ముఖ్యంగా చెరువుల మత్తడులు, మత్తడి కింద ఉన్న బండ్లు, తూములు దెబ్బతిన్న ప్రాంతాలను గుర్తించి, వాటి మరమ్మతులకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. వర్షాకాలం నేపథ్యంలో మత్తడులు, బండ్లు, తూములు బలహీనంగా ఉన్న చోట్ల ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.గుర్తించిన పనులకు సంబంధించి వెంటనే ఎస్టిమేట్లు సిద్ధం చేసి, ఆలస్యం లేకుండా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అత్యవసరంగా చేపట్టాల్సిన పనులను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి, నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమీక్షలో నీటిపారుదల శాఖ ఎస్ఈ ఎం. రమేష్, ఈఈ ప్రశాంత్, డీఈ దయాకర్‌తో ఏఈలు తదితర అధికారులు పాల్గొన్నారు..

# అంటరానితనం నిర్మూలనకు అందరూ పాటుపడాలి

## - సర్పంచ్. రేకుల జ్యోతి



**కాల్వ శ్రీరాంపూర్ ఆగస్టు 31 (ప్రజా జ్యోతి)**

అంటరానితనం నిర్మూలనకు .అందరూ పాటుపడాలని సర్పంచ్ రేకుల జ్యోతి ప్రజలకు సూచించారు. మండలంలోని గంగారం గ్రామంలో సోమవారం రోజున అంటరాని తనం నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు . పలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపర్డెంట్ శ్రీధర్. సెక్రెటరీ షాబుద్దీన్. జిపిఓ అనిల్. ఉపసర్పంచ్ మేడి అశోక్. తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ రెసిడెన్షియల్ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ తనిఖీ

## - మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని సూచన

**వేములవాడ,ఆగస్టు,31:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణంలోని గుడి చెరువు సమీపంలో మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర విద్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డైనింగ్ హాల్ కి వెల్లి పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని ఆరా తీశారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు.పలువురు విద్యార్థులు ప్రత్యేక తరగతుల్లో చదువుతుండగా వారితో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి అన్ని పాఠ్యాంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదవాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని ఆకాంక్షించారు. వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతపై అవగాహనతో ఉండాలని సూచించారు.



# ఆధార్ తప్పిదంతో బోదకాలు పింఛన్‌కు బ్రేక్ ?

## - పింఛన్ పునరుద్ధరించాలని ప్రజావాణిలో వినతి,

**ఎండపల్లి, ఆగస్టు 31, ప్రజా జ్యోతి**



ఆధార్ నంబర్ తప్పుగా నమోదైన కారణంగా నిలిచిపోయిన ఫైలేరియా (బోదకాలు) పింఛన్‌ను పునరుద్ధరించాలని మండలంలోని గుల్లకోటకు చెందిన లబ్ధిదారులు గొల్లపల్లి మల్లవ్వ ,ఇండ్ల వెంకయ్య, వనం పుష్పలత , సోమవారం ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. పింఛన్ డేటాలో ఆధార్ నంబర్ తప్పుగా నమోదైందని, దీంతో పింఛన్ నిలిచిపోయిందని , అధికారులు ఆధార్ వివరాలను సరిచేసి తమ పింఛన్‌ను వెంటనే పునరుద్ధరించాలని అధికారులను వేడుకున్నారు.

# 10వేల ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకి కృషి చేస్తా ...!

## - రాజకీయాల కతీతంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు

## - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**రాయికల్, ఆగష్టు 31 (ప్రజా జ్యోతి)**



నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు జగిత్యాల నియోజకవర్గానికి 10వేల ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.సోమవారం రాయికల్ పట్టణానికి చెందిన ఇందిరమ్మ లబ్ధిదారులు తాటిపాముల మంజూష రాజశేఖర్,మండలంలోని చింతలూరు గ్రామానికి చెందిన కండ్ల పెల్లి భీమరాజు నర్సయ్య,





రామజీపేట గ్రామానికి చెందిన సుర మౌనిక విజయ్, కమిరె లక్ష్మి రాజం,ఇటిక్యాల గ్రామానికి చెందిన నేరెళ్ల కిష్టమ్మ లక్ష్మయ్య లకు చెందిన ఇందిరమ్మ గృహప్రవేశాలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి కానుకలు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూనియోజకవర్గానికి మొదటి విడత 3500, 2వ విడత 2 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయన్నారు.గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో పండగ వాతావరణం నెలకొందన్నారు.జగిత్యాల పట్టణానికి 4500 డబల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరు చేసిన కేసీఆర్ కు అదేవిదంగా మౌలిక సదుపాయాలు కల్పన కోసం 36 కోట్లు నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి లకు ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్న అన్నారు.రేవు దాటాక తెప్ప తగిలేసే రకం కాదు నేను అని జగిత్యాల నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి సంక్షేమ రెండు చేకూర్చే విధంగా కృషి చేస్తానన్నారు.ఒక్కో గ్రామానికి 20 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా దాదాపు 1 కోటి రూపాయల నిధులు లబ్ధిదారుల ఖాతాలో నేరుగా జమ అయ్యాయన్నారు.గత ప్రభుత్వంలో గ్రామాల్లో ఇండ్ల మంజూరు చేయలేక పోయామని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సొంత స్థలం ఉన్న నిరుపేద కుటుంబాలకు 5 లక్షల రూపాయలతో సొంతింటి కల నెరవేరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ మల్లారెడ్డి,సర్పంచులు వనిత రమేష్, బెజ్జంకి మోహన్,అంజన్న,మల్లేశం,బోదాసు చంద్రశేఖర్,నీరటి శ్రీనివాస్,కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్,కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్,రాయికల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసం రాజేందర్,నాయకులు కోల శ్రీనివాస్,తంగెళ్ల రమేష్,అచ్యుత్ రావు,గన్నే రాజరెడ్డి,మహేందర్ బాబు,మచ్చ శేఖర్,మురళి,రాజేష్,ముఖీద్,మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్,సామల్ల వేణు,జలెందర్,గుజ్జుల మోహన్ రెడ్డి బొలిశెట్టి నారాయణ భూమేష్,పడిగేల నర్సింహా,అంబల్ల రాంరెడ్డి దొంగ గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అనూహ్య స్పందన

**ఎండపల్లి, ఆగస్టు 31, ప్రజా జ్యోతి,**




ప్రజా సమస్యల పరిష్కారానికి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ఎంపీడీవో డి.కృపాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు 12 అర్జీలను సమర్పించారు. అధికారులు దరఖాస్తులను స్వీకరించి, సమస్యల వివరాలను పరిశీలించారు. అర్జీలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ తో పాటు మండలంలోని పలు శాఖల అధికారులు, పాల్గొన్నారు,

# విద్యార్థులకు ఉచిత యూనిఫాంల పంపిణీ

**కథలాపూర్, ఆగస్టు 31(ప్రజాజ్యోతి):**



తాండ్రియాల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచిత యూనిఫాంలు, ప్రీ ప్రైమరీ విద్యార్థులకు ఉచిత వర్క్‌బుక్‌లను సోమవారం పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పారిపెల్లి రవికుమార్, గ్రామ సర్పంచ్ జంగ శివానిరంజిత్, ఉపసర్పంచ్ అల్లూరి జనార్ధన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలను అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పథకాల ద్వారా విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ తోపరపు సుమిత, గ్రామ కార్యదర్శి రవీందర్, వార్డు సభ్యులు సురకంటి విజయ, మంచాల మహేష్, పానుగంటి త్రివేణిసాగర్, ఉపాధ్యాయులు సత్య, నరేష్, మధు, రాజు, శ్రీధర్, సంధ్య, అనూష, మయూరి తదితరులు పాల్గొన్నారు.

# కేసుల దర్యాప్తులో జాప్యం వద్దు..

## - ప్రజలకు మెరుగైన సేవలందించాలి

## - కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ రాములు వార్షిక తనిఖీ

## - పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి..

## - రికార్డుల నిర్వహణపై సమగ్ర పరిశీలన



**కోరుట్ల, ఆగస్టు 31 ప్రజాజ్యోతి**

కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ రాములు వార్షిక తనిఖీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించిన ఆయన.. కేసుల దర్యాప్తు తీరు, పెండింగ్ కేసుల వివరాలు, రికార్డుల నిర్వహణ, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై సమగ్రంగా సమీక్షించారు. వార్షిక తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్‌లోని కేసు ఫైల్స్, వివిధ రకాల రిజిస్టర్లు, రికార్డులు, ఇతర ముఖ్యమైన దస్తావేజులను డీఎస్పీ రాములు క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తు పురోగతిని తెలుసుకుని, కేసుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.



### - ప్రజల సమస్యలకు తక్షణ స్పందన

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజల సమస్యలను సానుకూలంగా స్వీకరించి, చట్టపరమైన పరిధిలో వాటికి వేగవంతమైన పరిష్కారం అందించాలని డీఎస్పీ రాములు సూచించారు. ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ పోలీస్ శాఖపై విశ్వాసం పెంపొందించేలా ప్రతి ఒక్కరూ విధులు











నిర్వహించాలని అన్నారు.

### - నేరాల నియంత్రణపై అప్రమత్తంగా ఉండాలి

శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ రాములు సిబ్బందికి సూచించారు. తమ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాలు, నేరాల నియంత్రణ, ప్రజల భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను కూడా పరిశీలించిన ఆయన.. పరిశుభ్రత, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు అందుతున్న పోలీస్ సేవల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

### - క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి

ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందితో మాట్లాడిన డీఎస్పీ రాములు.. విధి నిర్వహణలో అంకితభావం, క్రమశిక్షణ, బాధ్యతాయుత వైఖరి, అప్రమత్తత ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రజల రక్షణే ప్రధాన కర్తవ్యంగా భావించి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ వార్షిక తనిఖీలో సీఐకే. లక్ష్మీనారాయణ, ఎస్ఐ జి. శ్యామ్ రాజ్ తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అపరిశుభ్ర వాతావరణంలో మాంసం అమ్మకాలు

## - ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం

## -మండల ప్రజావాణిలో ఫిర్యాదు

**మల్యాల, ఆగస్టు 31, ప్రజా జ్యోతి :**

అపరిశుభ్ర వాతావరణంలో మాంసం అమ్మకాలు చేస్తూ ప్రజా ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారని మల్యాల మండల ప్రజావాణిలో కొంతమంది యువకులు (ఎంపీడీవో) నోడల్ అధికారికి ఫిర్యాదు అందజేశారు. అంగడి బజార్ సమీప ప్రాంతంలో మురికి కాలువ పక్కన మాంసం అమ్మకాలు చేపడుతున్నారని, రోడ్డు పైన ఉన్న దుమ్ము ధూళి, బురద,ఈగలు, కీటకాలు, బ్యాక్టీరియా మాంసం పై చేరి కొనుగోలు చేసిన ప్రజలు రోగాల పాలవుతున్నారని తెలిపారు. వెటర్నరీ డాక్టర్ ఆమోదం లేని, నాణ్యత లేని కొలతలకు, తూనికలకు విరుద్ధంగా దుకాణం లేని ప్రాంతాలలో మాంసాన్ని విక్రయిస్తున్నారని, అధికారుల పర్మిషన్ లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మాంసాన్ని విక్రయిస్తున్న యజమానులపై చర్యలు తీసుకుంటూ ప్రజలకు నాణ్యమైన మాంసం అందేలా చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.



# రైతులకు యూరియా ఇబ్బందులు తొలగించాలి

## - ఎమ్మార్పీఎస్, ఎండపల్లి అధ్యక్షుడు

## కుమారస్వామి ప్రజావాణిలో వినతి,

**ఎండపల్లి, ఆగస్టు 31, ప్రజా జ్యోతి**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎరువుల యాప్‌ను తక్షణమే రద్దు చేసి, పాత పద్ధతిలోనే యూరియా పంపిణీ చేయాలని రైతులకు యూరియా ఇబ్బందులు తొలగించాలని ఎమ్మార్పీఎస్ ఎండపల్లి మండల అధ్యక్షుడు చెన్న కుమారస్వామి సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఎంపీడీవో దొండ కృపాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రైతుల్లో చాలామంది నిరక్షరాస్యులు ఉన్నారని, యాప్ వినియోగంపై సరైన అవగాహన లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనికితోడు సాంకేతిక సమస్యలతో సమయానికి యూరియా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని యూరియా యాప్‌ను వెంటనే రద్దు చేసి, గతంలో మాదిరిగా ఎరువుల పంపిణీ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు.

